ఎందుకని యేసు క్రీస్తు మనలను క్షమింపకమునపే మన పాపములను ఆయన మీద వేసుకోవలసి వచ్చింది?

మన స్థానములో మరణించుట కొరకు,యేసుక్రీస్తు మనకులాగా మారవలసి వచ్చింది – పాపముగా.మనము మన జీవితాలను పూర్తిగా స్వార్ధముతో, కోరికలతో,గర్వముతో,కోపముతో,కఠినముతో మరియు విరోధాలతో నింపుకొని యున్నాము.మీరు అద్దములో చూచుకొనుచూ మీరు చూస్తున్న దానిని స్తుతించిగలరా? దేవుడు నీ అంతరంగమును చూస్తున్నాడు. ఆయన ఎంతో అసహ్యించు కొనుచున్నాడు .

**బైబిల్ ఈవిధముగా మనతో చెప్పుచున్నది.**

అందరునూ పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు. **రోమా 3:23**

మేలు చేయువాడు లేడు,ఒక్కడైననూ లేడు. **రోమా 3:12**

లోపలి నుండి, అనగా మనుష్యుల హృదయములో నుండి దురాలోచనలును జారత్వములును, దొంగతనములును, నరహత్యలును వ్యభిచారములును లోభములును చెడుతనములును కృత్రిమమును కామ వికారమును మత్సరమును దేవదూషణము అహంభావమును అవివేకమును వచ్చును. ఈ చెడ్డవన్నియు లోపలినుండియే బయలు వెళ్ళి, మనుష్యుని అపవిత్ర పరచునని ఆయన చెప్పెను. మార్కు 7:21–23



నీ యొక్క ఆలోచనలన్నీ అపవిత్ర పరచబడి యున్నవి. నీవు ఆలోచిస్తున్నట్లుగానే నీవు వున్నావు. ప్రతీ నీచమైన కార్యము ఆలోచనల వలనే



ఆరంభమవుతుంది.నీవు నీ ఆలోచనల కంటే వున్నతంగా లేవు,మరియు దేవుడు లేనటువంటి ఒక్క దినము చాలా భయంకరముగా వుంటుంది.

దేవుడు వేషధారులను మరి ఎక్కువగా తీర్పుతీర్చును, మరియు మన హృదయములో వున్న ఆశలకు కూడా ఆయన తీర్పు తీర్చును. నీవు వ్యభిచారములో వుండగా నీ హృదయములో వున్న కోరికలను దేవుడు చూస్తున్నాడు.

నేను మీతో చెప్పునదేమనగా.ఒక స్త్రీ ని మోహపు చూపుతో చూచు ప్రతివాడు అప్పుడే తన హృదయమందు ఆమెతో వ్యభిచారము చేసిన వాడగును. **మత్తయి 5:28**



దేవుడు నీహృదయములో వున్న ద్వేషమును హత్యగా చూస్తూవున్నాడు."నేను మీతో చెప్పునదేమనగా –తన సహోదరుని మీద కోపపడు ప్రతివాడు విమర్శకు లోనగును,తన సహోదరుని చూచి వ్యర్థుడా అని చెప్పువాడు మహాసభకు లోనగును : ద్రోహి అని చెప్పువాడు నరకాగ్నికి లోనగును" **మత్తయి 5:22**

వ్యభిచారిణిని చూసి ఆశించు పాపము మానలేని కన్నులు గలవారునూ ఆస్తిపరులైనవారి మనసులను మరుకొల్పుచూ లోభిత్వమందు సాధకము చేయబడిన హృదయమును గలవారునూ శాపగ్రస్తులునై యుండిరి. 2 పేతురు 2:14



మీరు ఆఖరుగా చేసినదికూడా తీర్పులో మీముందు నిలువ బడుతుందా? దేవుడు మీరు చేసిన ప్రతీ పాపమును తీర్పుదినమున మీకు వ్యతిరేకముగా తీసుకువస్తాడు గాలి చొరబడనంతగా మిమ్మును మీరు కట్టు

కున్నారు. యింతవరకు ఏమి జ్ఞాపక ముంచున్నా అని ఆశ్చర్య పోవుచున్నారా (మీ యొక్క ఆలోచనలతో సహా) మీ తల్లి కూడా వాటిని చదువుతుందని సిగ్గుపడుచున్నారా?

"గనుక మీపాపముమిమ్మును పట్టుకొనును" **సంఖ్యాకాండము 32:23."**

గూఢమైన ప్రతి యంశమును గూర్చి దేవుడు విమర్శచే యునప్పుడు ఆయన ప్రతి క్రియను అది మంచిదేగాని చెడ్డదేగాని,తీర్పులోనికి తెచ్చును. ప్రసంగి **12:14**



మనుష్యులొక్కసారే మృతి పొందవలెనని నియమింపబడెను.ఆ తరువాత తీర్పుజరుగును. హెబ్రీ **9:27.**

మీ పాపమునకు వున్న కారణములు, తీర్పుదినమున నీవు దేవునితో ప్రయత్నించగలవా?

**<u>పాపమునకు ఫలితము నిత్య మరణము.</u>**

పాపము వలన వచ్చు జీవితము మరణము. **రోమా 6:23**

పాపము జేయువాడే మరణంనొందును. హెబ్రి 18:4

ప్రభువైన యేసు తన ప్రభావమును కనుపరచు దూతలతో కూడా పరలోకము నుండి అగ్నిజ్వాలలో ప్రత్యక్షమై,దేవుని నెరగని వారికి,మన ప్రభువైన యేసు సువార్తకు లోబడని వారికిని ప్రతిదండన చేయునప్పుడు మిమ్మును శ్రమపరచు వారికి శ్రమయు,శ్రమపొందుచున్న మీకు మాతో కూడా విశ్రాంతియు అనుగ్రహించుట దేవునికి న్యాయమే. **2 థెస్స 1:8-9**

అయితే "కొన్ని చిన్నచిన్న పాపాలను బట్టి ప్రతి ఒక్కరిపై దేవుడు ఎందుకు కోపగించు కొనుచున్నాడు మరియు దండించుచున్నాడు ? పాపము "అల్పమైనది" లేక అంతగా పట్టించు కోవలసినది కాదని మన అభిప్రాయము. అయితే దేవుని దృష్టిలో నిందించదగినది మరియు దండించవలసినది.



దేవుడు జోక్యము కలిగించు కొననట్లయితే అది మరణముతో ముగుస్తుంది. పాపము ప్రేమను గొంతుపిసికి చంపుతుందని నీవు చూచి యున్నావు.కుటుంబాన్ని విచ్ఛిన్నం చేస్తుంది.స్నేహితులను వెన్నుపోటు పోడుస్తారు.నిజంగా అంత అవసరం లేక పోయినా హేళన చేస్తారు.జాలితో వెనుదిరిగి మనస్సాక్షికి విరుద్ధంగా అబద్ధమాడెదరు. ఇవన్నియు తెలిసే చేస్తూ ఉంటారు.మరియు ఉదయ మందు పశ్చాత్తాపపడుదురు.

పాపమునకు ముగింపు చేసెదెవని దేవుడు వాగ్దానము చేసెను. పాపమునకు శిక్ష విధించును .మరియు మనము నివశించుచున్న భూమితో సహ సంబంధము గల ప్రతిదానిని శిక్షించెను.ఒకని పాపము దేవుని యొద్ద నుండి శాశ్వతముగా దూరము చేస్తుంది.నీలో పాపమున్నంత వరకు నీవు దేవునికి విరోధివే.మరియు నీవు నాశనమునకు నిర్ణయించబడితివి.

**<u>నరకము నిజమైనటు వంటి స్థలము:-</u>** అలాగే యుగ సమాప్తియందు జరుగును దేవదూతలు వచ్చి నీతిమంతలలో నుండి దుష్టులను వేరుపరచి, వీరిని అగ్ని గుండములో పడవేయుదురు. అక్కడ ఏడ్పును ఏండ్లు కొరుకుటయును ఉండును. **మత్తయి 13: 49-50**

దేవుడు తన కోపమును సంతృప్తి పరచుకొనుటకు నరకమును సృష్టించ లేదుకాని, తన పరిశుద్ధతను సంతృప్తి పరచుటకు సృష్టించెను.నరకమనునది భూమికి చెత్తకుప్ప వంటిది. ప్రపంచములో వున్నటు వంటి పనికిరానివన్ని దానిలో వేయబడును. ఆఖరుగా యిది తిరుగుబాటు స్వభావమును, కఠినత్వమును, గర్వమును, కోరికలను, మరియు పతనములను తీసుకొనేటు వంటి ఒక నల్లని రంధ్రము వంటిది.ఈ భయంకరమైన నిత్యనరకమనేటువంటి ఈ అగ్ని సముద్రములో కూడా పాపులు పశ్చాత్తాప పడరు. వారికి దేవుని పట్ల,నీతి కార్యముల పట్ల విరోధము శతాబ్ధములనుండి వస్తూవున్నది. మీ హృదయములు యింకా కఠినము కాకమునుపే మీరు పశ్చాత్తాపపడుటకు సహాయము చేయును గాక.

**కాని దేవుడు మార్గమును సిద్ధపరచియున్నాడు**



దేవుడు మనము భయంకరమైన నరకము ద్వారా బాధననుభవించెదమని తెలిసి ఆయన మనలను రక్షించుటకు ఒక మార్గమును కల్పించి యున్నాడు ఆయన అత్యధికమైన ప్రేమ చేత యేసు క్రీస్తు పరలోకము నుండి కాలము మరియు సమయములలోనికి ఒక కన్య గర్భము ద్వారా వచ్చాడు. ముప్పదిమూడు సంవత్సరముల తరువాత,ఈ గ్రహమును విడచి పెట్టుటకు ముందు తనకు తాను మన పాపములను వస్త్రములుగా ధరించి త్యాగామూర్తిగా రోమీయుల సిలువమ్రానుపై దేవుని ఎదుట మన కొరకు రక్తమును చిందించి యున్నాడు.

**సిలువ సహనమై యున్నది**



మొదటిగా తొమ్మిది తోకలు కలిగిన కొరడాతో 39 కొరడా దెబ్బలు కొట్టిరి. ప్రతి చర్మపు వారు చివర చర్మమును చీల్చగలిగిన పదునైన ఆయుధములు కలిగి వున్నది. 351 చీలికలు చేయగలిగినంతటి బలము కలిగినది. ఆయన కండ్లకు గంతలు కట్టి గుర్తించ లేనంతగా కొట్టబడెను. వారు ఆయన గడ్డపు



వెంట్రుకలను పెరికిరి ముండ్ల కిరీటము ఆయన తలపై పెట్టబడెను. శత్రువుల గుంపులో నున్న మతవాదులు,ఆయన ముఖముపై ఏరులై ప్రవహించుచున్న రక్తము పై ఉమ్మివేసిరి.

ఆయన నిశ్శబ్ధముగా నిలువబడియుంగా,భయంకరమైన బాధ ముళ్ళు కాదు తలను గీరటం లేదా వెనుక నుండి ఆయనను ఈడ్చుచూ చర్మమును లాగడం.



<u>అది మన పాపము యొక్క అవమానమైయున్నది.</u>

<u>ఆయన నీ స్థానమును తీసుకొనియున్నాడు.</u>

ప్రజలందరి పాపములు, జరిగినవి, జరగబోవునవి అన్ని క్రీస్తు మీద మోపబడి యున్నవి.బైబిల్ ఈ విధముగా చెప్పుచున్నది ఆయన పాపముగా మారి యున్నాడు.దానిని ఆయన ఎంతో సన్నిహితంగా భరించాడు.ఆయన అవమాన పరచబడెను. మనకు రక్షణనిచ్చుటకు ఆయన “సిలువను భరించెను” ఆలోచించండి ! ఎంతో పవిత్రమైనటు వంటివాడు ఎంతో అపరిశుద్ధమైనటు వంటి అపవిత్రమైనటు వంటి స్థానములోనికి వచ్చెను.



“మనమాయన యందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగా చేసెను.” 2 కొరింథీ 5:21

“ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రాను మీద మోసికొనెను” 1 పేతురు .2:24

“యెహోవా మన యందరి దోషమును అతని మీద మోపెను”యెషయా .53:6

“అతడు తన్నుతానే పాపపరిహారార్థబలిగా చేసెను” యెషయా .53:10

“ఏలయనగా మనలను దేవుని యొద్దకు తెచ్చుటకు,అనీతిమంతుల కొరకు నీతిమంతుడైన క్రీస్తు శరీర విషయములో చంపబడియు, ఆత్మ విషయములో బ్రతికింపబడి,పాపముల విషయములో ఒక్కసారే శ్రమపడెను”

1 పేతురు .3:18

ఆయన వద్దకు పశ్చాత్తాపముతో వచ్చు వారి నందరిని స్వీకరించుటకు క్రీస్తుయొక్క హస్తములు ఎంతో వెడల్పుగా సీలలతో కొట్టబడియున్నవి

ఆయన పాపమును తీసుకొని యున్నాడు.పాపము దేవుని యొక్క నీతి

ఆయన యొక్క నీతిని నేను పొందుకొని యున్నాను.

“దేవుడు మన కొరకు ఆయనను పాపముగా చేసెను.

....ఎందుకనగా మన మాయనమందు దేవుని నీతి అగుటకు ” 2వ కొరింథీ .5:21



| | |
|---|---|
| ఆయన ఒక పాపిగా మనస్థానమును తీసుకొని యున్నాడు. | ...కనుక పాపము లేనటు వంటి దేవుని కుమారునిగా ఆస్థానమును నీవు స్వీకరించు |
| ఆయన నీ కొరకు మరణించియున్నాడు. | ....కనుక నీవు ఆయనతో జీవించ వచ్చు |
| ఆయన నరకమునకు వెళ్ళేపాపము ఆయన చేయలేదు. | నీకు నీవు నీతి కార్యములు చేసి పరలోకమునకు వెళ్ళలేవు |
| ఆ సమయములో యేసు క్రీస్తు నీ పాపములను స్వీకరించి “పాపముగా మారెను. | ఈ సమయమందే ఆయన నీతిని నీవు స్వీకరించి నీతిమంతునిగా మార్పు చెందు. |
| విశ్వాసముతో యేసేపాపముగా మారెను. | ......విశ్వాసము ద్వారా నీవు నీతిమంతునిగా మార్పుచెందు. |

నీవు స్వీకరించేటువంటి నీతి నీవు చేసే కార్యముల ద్వారా నీవు సంపాదించు కోలేవు. అది దేవుడు నీకొరకు చేసినటువంటి బహుమానమై యున్నది.

## ఈ శుభవార్తను నీవు నముచున్నావా ?

కృళ్ళి రోతగా వున్న నీ కొరకు ఆయన యిదంతా చేసియున్నాడు ఒక వేళ నీవు దేవుడు కావాలను కుంటే,నీ హృదయ పూర్వకముగా నీవు నమ్మితే నీ పాపములు క్షమించబడును,



“దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వాని యందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్య జీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను” యోహాను. 3:16

ఇది ఒక మతము కాదు. యేసు ఒక వ్యక్తి యై ఉన్నాడు ఆయనను నమ్ము ,ఆయనను ప్రేమించండి ఆయన మార్గములో నడవండి ఈ శుభవార్తను మీరు నమ్మినట్లయితే యేసు క్రీస్తు మీ పాపములను క్షమించి మీ జీవితాలను మార్చి వేస్తాడు. మీకు రక్షకునిగా వున్నందులకు వందనములు చెల్లించండి. మీరు యింకా క్రీస్తు గురించి తెలుసుకోగోరినట్లుయితే కింగ్ జేమ్స్ బైబిల్‌లో యోహాను సువార్తను చదవండి తపాలా చిరునామా ద్వారా మమ్ములను సంప్రదించుటకు వెనుకాడవద్దు



**<u>దేవుడు యేసును పాపముగా చేసియున్నాడు.</u>**

**<u>ఘోరము !నీ చము !అసహ్యము!</u>**

యేసు క్రీస్తు ,దేవుని పాపములేని కుమారుడు మానవులందరి యొక్క నీచాకార్యములతో కప్పబడినాడు !ఎవరు ధైర్యము చేయగలరు ? దేవుడు ధైర్యము వహించాడు –నశించు ఆత్మల కొరకు ఆయన తన ప్రియమైన కుమారుని జీవితమును క్రయ ధనముగా యిచ్చుటకు ధైర్యము వహించి యున్నాడు.

నేను తీర్చలేనంతగా ఆయనకు నేను ఋణపడి యన్నాను. ఆయన ఋణమును చెల్లించియున్నాడు.ఆయన అచ్చియుండ లేదు.


డిస్ట్రిబ్యూటర్ : **యం. జోసఫ్ ప్రసాద్**

**ఫాలో జీసస్ టీమ్, ఇసుకపల్లి, 17వ వార్డు, రేపల్లె – 522 265,**

**గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఇండియా.**

**Published By : NO GREATER JOY MINISTRIES INC,**

**1000 PEARL ROAD, PLEASANT VILLE, TN 37033. USA.**